## కోతిరాంపూర్‌లో
## అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం



2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి


ఆదివారం ,21, జులై 2024 | 6 పేజీలు

## హుజురాబాద్ ఏరియా హాస్పిటల్

# వైద్యుల బదిలీ

- ఆరుగురు డాక్టర్లు బదిలీ ముగ్గురు డాక్టర్ల చేరిక.
- ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందేనా?

జమ్మికుంట, జూలై 20 (ప్రజా జ్యోతి ): హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు డాక్టర్ల ను శనివారం ఒకేసారి బదిలీ చేయడంతో నియోజకవర్గ ప్రజలు అయోమయంలో పడ్డారు . ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహించే ఆరుగురు వైద్యులు బదిలీ కాగా వారి స్థానంలో తిరిగి ముగ్గురిని నియమించడం అధికారుల తీరుకూ విమర్శలకు దారి తీస్తుంది.



6లో..

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
8,9,10వ తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్..
విద్యార్థులకు బోధిస్తున్న అంశాల పై ఆరా...
పాఠశాలలోని వంటశాల, స్టోర్ గది,బాలుర టాయిలెట్ల సందర్శన..
గైర్హాజరైన ఉపాధ్యాయుల పై చర్యలకు ఆదేశాలు జారీ...
గీత నగర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

సిరిసిల్ల:జూలై 20 (ప్రజా జ్యోతి) విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీత నగర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భగా 8,9,10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషు , గణితం, భౌతిక శాస్త్రాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.



2లో..

# విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యను అందించాలి





**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**8,9,10వ తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్..**

**విద్యార్థులకు బోధిస్తున్న అంశాల పై ఆరా...**

**పాటశాలలోని వంటశాల, స్టోర్ గది,బాలుర టాయిలెట్ల సందర్శన..**

**గైర్హాజరైన ఉపాధ్యాయుల పై చర్యలకు ఆదేశాలు జారీ...**

**గీత నగర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**

**సిరిసిల్ల:జులై 20 (ప్రజా జ్యోతి)**

విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీత నగర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భగా 8,9,10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషు , గణితం, భౌతిక శాస్త్రాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు గణితం, ఆంగ్లం సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు. ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాటశాల ఆవరణలోని బాలుర టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించినారు. ముందస్తు సమాచారం లేకుండా, సెలవు దరఖాస్తు ఇవ్వకుండా గైర్హాజరైన ఉపాధ్యాయుల పై చర్యలకు డి.ఈ.ఓ ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






# కలెక్టరేట్ లో ప్రజాపాలన సేవా కేంద్రం ను సందర్శించిన జిల్లా కలెక్టర్

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ విజ్ఞప్తి

**సిరిసిల్ల: జులై 20(ప్రజా జ్యోతి)**

ప్రజల సౌకర్యార్థం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాల లోని ఎం.పీ.డీ.ఓ. కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు






అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట డి.పి.ఆర్. ఓ. వంగరి శ్రీధర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# రుణమాఫీ లిస్టులో పేరు లేదని రైతుల ఆందోళన

**లక్ష లోపు ఉన్న పూర్తిస్థాయిలో కానీ రుణమాఫీ**

**సుల్తానాబాద్ జులై 20 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీ పథకాలలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకంలో భాగంగా మూడు విడతలుగా నిధులను విడుదల చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించగా అందులో భాగంగా గురువారం లక్ష రూపాయల లోపు రుణమాఫీ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కుటుంబ సభ్యుల యొక్క ప్రాముఖ్యతను గుర్తించేందుకు రేషన్ కార్డును పరిగణంలోకి తీసుకోవాలని పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం పలుమార్లు చెప్పిన కానీ మండలంలోని వివిధ గ్రామాలలో పూర్తి స్థాయిలో లక్ష లోపు ఉన్న రైతు రుణాలు మాఫీ కాలేదు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు సంబంధిత అధికారులు ఇప్పటికీ మండలంలోని గ్రామాలలో లక్షలోపు ఉన్న రుణమాఫీ ప్రక్రియ లిస్టును గ్రామాల్లోకి పంపించగా అందులో తమ పేరు లేదంటూ కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లక్ష లోపు ఉన్న రుణమాఫీ ప్రక్రియను పూర్తిస్థాయిలో రైతులకు అందే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయురాలను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**సిరిసిల్ల: జులై 20(ప్రజా జ్యోతి)**



అధికారికంగా అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఓ ఉపాధ్యాయినిని సస్పెండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించారు. సెలవు విషయమై అధికారికంగా అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన రాధారాణి స్కూల్ అసిస్టెంట్(మ్యాథ్స్) టీచర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రభుత్వ సలహాదారు కె కేశవరావుని మర్యాద పూర్వకంగా కలిసిన తుమ్మేటి




**జమ్మికుంట, జూలై20( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన కె కేశవరావు ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు,జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# మండల అధ్యక్షున్నీ పరామర్శించిన టీడీపీ పార్టీ నాయకులు

**సిరిసిల్ల: జులై 20(ప్రజా జ్యోతి)**

తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు చేట్కూరి నారాయణ గౌడ్ మాతృమూర్తి చేట్కూరి సత్తవ్వ ఇటీవల మరణించినందున శనివారం కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు,రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్, రాష్ట్ర నాయకులు మాలోత్ సూర్య నాయక్, నారాయణ గౌడ్ నివాసంలో వారిని పరామర్శించడం జరిగింది.



# నీటితో ఇబ్బందులు ఎదురైతే సమాచారం అందించండి

**మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు**

**సుల్తానాబాద్ జూలై 20 (ప్రజా జ్యోతి)**

వర్షం నీరు రోడ్డు పైకి చేరి రాకపోకలకు ఇబ్బందులు సమాచారం అందించండి మున్సిపల్ చైన్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ లో రోడ్లు జలమయం కావడంతో తక్షణమే చైర్పర్సన్ చేరుకొని జెసిబి సహాయంతో రోడ్డుపై ఉన్న నీరును ప్రక్కల కు కచ్చా ట్రైన్ తీసి నీరు రోడ్డుపై విలువకుండా చర్యలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా రహదారులపై అలాగే కాలనీలలో ఇండ్లకు నీరు చేరితే తక్షణమే మున్సిపల్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు వర్షంలో ప్రజలు ఎవ్వరు ఇబ్బందులు ఎదుర్కోవద్దని ముందస్తు చర్యలు చేపడుతున్నామని వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వివిధ రకాల రుగ్మతలు దరి చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మంచినీరు విషయంలో అధిక జాగ్రత్తలు



పాటించాలని, శిధిలావస్థకు చేరిన ఇండ్లలో ఎవరు నివసించవద్దని వర్షాల కారణంగా అవి కూలిపోయే ప్రమాదం ఉంటుందని సూచించారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తో పాటు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# కోతిరాంపూర్ లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం

**చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



కరీంనగర్ లోని కోతి రాంపూర్ అన్నమనేని గార్డెన్ లో శనివారం స్త్రీ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మ మాట-అంగన్ వాడీ బాట కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అంగన్వాడీ



కేంద్రాల బోధన పరికరాలను పరిశీలించారు. ఆట వస్తువులు, పుస్తకాలను పర్యవేక్షించారు. చిన్నారులకు గర్భిణీలకు అందించే పోషకాహారం ప్రదర్శనను తిలకించారు. కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాటిస్తే తప్పదు ఇచ్చిన హామీలు నెరవేర్చి తీరుతాం


**ఎలాంటి అవినీతి లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తాం**

**అధికారులు ప్రజలు మెచ్చేలా పనిచేయాలి నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్ జూలై 20 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్.వి.ఆర్ గార్డెన్ లో శనివారం పట్టణంలోని,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 59 మంది కళ్యాణ లక్ష్మి, 9 షాది ముబారక్ 68,07,888 /- లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్విరామంగా ప్రజల కోసం పనిచేస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఐదు లక్షలు రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీ ని 10 లక్షల రూపాయలకు పెంచామని 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇందిరమ్మ గృహాలు అర్హులైన ప్రతి ఒక్క నిరు పేదకు అందిస్తామని స్పష్టం చేశారు పది సంవత్సరాల కాలంలో హామీలే తప్ప అమలు చేసింది లేదని ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని ప్రస్తుతం ఓ ఎమ్మెల్యే రైతు రుణమాఫీ సై అవాక్కులు చేవాక్కులు పేల్చడాని ఇప్పుడేమని సమాధానం చెప్తారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని గత ప్రభుత్వం తమ కార్యకర్తలకే పథకాలను అందించిందని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇసుకను నిలిపివేసామని తెలిపారు. మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపిస్తామని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా తమకు ఫోన్ చేస్తే స్పందిస్తామని గ్రామాలలో సైతం తమ నాయకులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లు మమ్మద్ నిషాద్ రఫీక్, చింతల సునీత రాజు, దున్నపోతుల రాజయ్య, ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి మినపల ప్రకాష్ రావు అంతటి అన్నయ్య గౌడ్ సాయిరి మహేందర్ చిలుక సతీష్ వేగోళం అబ్బాయి గౌడ్ కల్లేపల్లి జానీ దామోదర్ రావు పొన్నాల రాములు మండల రమేష్ పొన్నం చంద్రయ్య గౌడ్ దాసరి సతీష్ పులి వెంకటేశం శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అంగన్ వాడీల్లో మూడో తరగతి వరకు సమంజసం కాదు

**ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి**

**సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఆహ్వానిస్తున్నాం**

**– టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** అంగన్ వాడీలను ప్లేస్కూల్స్ గా మార్చి మూడవతరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరైంది కాదని, విరమించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. అంగన్ వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించటం లేదని కనుక 1,2,3 తరగతులను అంగన్ వాడీలకు అప్పగించటం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని టిఎస్ యుటిఎఫ్ అభిప్రాయపడుతున్నది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ప్రధాన కార్యదర్శి కెఎఫ్ జావేద్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానించతగినదని, ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికొక టీచరు, సబ్జక్టుకొక టీచరు, ప్రధానోపాధ్యాయులు, తగినంత బోధనేతర సిబ్బంది పాఠశాలలో ఉండేలా చూడాలని టిఎస్ యుటిఎఫ్ సూచించింది.

# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పై కేసు నమోదు

- **82లక్షలు తీసుకొని మోసం చేసాడని బాసాని పాపిరెడ్డి పిర్యాదు**
- **జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి**



**జమ్మికుంట,జూలై20 (ప్రజా జ్యోతి ):** కెనాల్ కాంట్రాక్ట్ వర్క్ లో బాగస్థునిగా చేర్చుకుంటామని చెప్పి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రంరాజు సురేందర్ రాజు 82లక్షలు తీసుకొని ఎలాంటి కాంట్రాక్ట్ ఇప్పించకుండా తిప్పుకుంటున్నారని తనను మోసం చేశారాని, కాంట్రాక్టు ఇవ్వకున్న డబ్బులు ఇవ్వాలని కోరగా చంపుతానని బెదిరిస్తున్నారని ఆబాది జమ్మికుంట కి చెందిన బాసాని పాపిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి ప్రకటన లో తెలిపారు.

# నూతన ఎస్సై గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు

**ముస్తాబాద్ జూలై 20(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గణేష్ ని శనివారం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సన్మానం చేసినట్లు మండల పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు తెలిపారు.ముస్తాబాద్ మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని,పార్టీలకు అతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ న్యాయ పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారికి తెలిపారు.నూతన ఎస్సై ని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,కేకే వ్యవస్థాపక అధ్యక్షులు అరుట్ల మహేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమురయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్,ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్,సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,శ్రీను,పట్టణ ఉపాధ్యక్షుడు ఎద్దండి మహేందర్ రెడ్డి,బంధనకల్ గ్రామ అధ్యక్షుడు రంజిత్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరం ఉంటే తప్ప వర్షానికి బయటకు వెళ్లద్దు**

**ఎస్.ఐ,శ్రావణ్ కుమార్**

**సుల్తానాబాద్ జూలై 20 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మానేరు పరిసర ప్రాంత గ్రామాలైన గొల్లపల్లి, గర్రెపల్లి, బొంతకుంటపల్లి, నీరుకుల్లా, గట్టేపల్లి, కదంబాపూర్, తొగర్రాయి, మంచిరామి లో గత రెండు రోజులుగ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దని ఎస్సై శ్రవణ్ కుమార్, సూచించారు. శనివారం మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు నిండుగా ప్రవహిస్తున్న మానేరు వాగు తో పాటు చెరువులు కుంటలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వర్షాల వల్ల నీరు నిలిచిన గుంతల వద్ద జాగ్రత్తలు పాటించాలని నీటి అడుగున గుంత లోతు ఎక్కువ ఉండటం వల్ల గానీ, భూమి తడిసి మెత్తగా ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంద న్నారు ఇంటి వద్ద, పని ప్రదేశాల్లో కరెంట్ వైర్లతో, తడిసిన స్విచ్ బోర్డులతో జాగ్రత్తగా ఉండాలని వర్షంతో గోడలు తడిసి ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ ఉంటాయని



నిత్యం మీరు గమనించే పరిసరాలే అయినా..వానలు పడుతున్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని . ముఖ్యంగా బర్ల కాపర్లు జాలర్లు ఎట్టి పరిస్థితుల్లో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించ వద్దని సూచించారు రైతులు వ్యవసాయ బావులు కుంటలను జాగ్రత్తగా పరిశీలించి వ్యవహరించాలని సూచించారు. అవసరం ఉంటే తప్ప వర్షంలో బయటకి రావద్దని కోరారు. వర్ష కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ప్రజలందరూ సహకరించాలని అన్నారు.ఇంకా రానున్న రెండు మూడురోజులు బారీగా వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కున్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో కరీంనగర్‌కి ఐఐటీ మంజూరు చేయాలి

**విభజన హామీల అమలుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలి**

**ఏబీవీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం 23న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కి రావాల్సిన విభజన హామీలు అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్రం పై ఒత్తిడి తేవాలని, విభజన హామీ చట్టం ప్రకారం కరీంనగర్ లో ఐఐటీ ఏర్పాటు చేయాలని విభజన హామీ చట్టంలో ఉన్న పది సంవత్సరాలు అయిన ఇప్పటికీ కరీంనగర్ లో ఐఐటీ ఏర్పాటు కాలేదని, కరీంనగర్ జిల్లాకి రావాల్సిన ట్రిపుల్ ఐటీ గతంలో కర్ణాటక రాయచూరుకి మంజూరు చేశారని, ఈ బడ్జెట్ లో కరీంనగర్ లో ఐఐటీ మంజూరు చేయాలని, గతంలో కరీంనగర్ జిల్లాకు సైన్స్ సెంటర్, స్థలం కూడా మంజూరు అయిన నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, శాతవాహన యూనివర్సిటీ కి న్యాక్ గుర్తింపు లేదని, శాతవాహన యూనివర్సిటీ కి 200కోట్ల నిధులు తీసుకురావాలని, పార్లమెంట్ పరిధిలో స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థి, నిరుద్యోగ యువతకు విద్య ,ఉపాధి అవకాశాలు స్థానికంగా దక్కేలా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, చిన్న, పెద్ద తరహా కంపెనీలు, పరిశ్రమలు కరీంనగర్ లో పార్లమెంటు పరిధిలో ఏర్పాటు అయ్యేలా బడ్జెట్ కేటాయింపుల్లో మంజూరు అయ్యేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని , తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఐఐటీ,



ఐఐఎం లాంటి అనేక ఉన్నత విద్యాసంస్థల కేటాయింపులు చేయాలని విభజన హామీ చట్టం చెప్పిన ఇప్పటికీ అమలు కాలేదని విభజన హామీల అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని,కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు 10% నిధులు కేటాయించాలని,కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ విద్యార్థి,యువతకు న్యాయం చేయాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.

# శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో గోరింటాకు వేడుకలు





**కోరుట్ల జూలై 20 (ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో ఆషాఢ మాసం సందర్భంగా మహిళలందరూ గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ పిల్లలు, పట్టణ ప్రజలు, ప్రతి ఒక్కరు ఆరోగ్యపరంగా, కుటుంబ పరంగా అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి మచ్చ కవిత, 33 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రుద్ర సుజాత,మధురిమ,కటుకం కవిత, చాప వందన, చింత రూపలత,అంజలి, లీలావతి, శశి కళ,ఆడేపు గీత,మమత, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియూలో ట్రాలీ అసోసియేషన్ డ్రైవర్ల చేరిక

● **జిల్లా అధ్యక్షుని సమక్షంలో 200 మంది చేరిక**

**జమ్మికుంట,జూలై20( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మండలంలోని ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ 200మంది సిఐటియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి సమక్షంలో చేరగా వారికి సిఐటియు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ కి ఓనర్స్ అభివృద్ధికి సిఐటియు తోడు ఉంటుందని భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం నుండి రోడ్డు టాక్సీ మినహాయింపులో ఇతర ట్రాన్స్పోర్ట్ టాక్సీ మినహాయింపులు పొందే విధంగా కలిసి పనిచేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట ట్రాలీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు మౌటమ్ రఘు, ఉప అధ్యక్షులు బత్తుల సతీష్, కుక్కల సతీష్,ప్రధాన కార్యదర్శి పులవేని కుమార్,క్యాషియర్ పర్లపల్లి పవన్, మాజీ అధ్యక్షుడు బండ మల్లయ్య, సలహాదారులు మాచినపల్లి



రాజు,తిరుపతి, పోనగంటి విజయ్,పుదారి శ్రీధర్ లతో పాటు 200మంది డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు..

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



ప్రపంచంలో చెస్ క్రీడకు ప్రత్యేమైన స్థానం ఉన్నదని,ఈ క్రీడను ఆడదానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారని పాఠశాల నిర్వాహకులు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించినటువంటి చెస్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల పట్ల యువత చాలా శ్రద్ధ వహిస్తున్నదని,చెస్లో నైపుణ్యం పొందడానికై చాలా ఆసక్తి ప్రదర్శిస్తున్నారని చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెస్లో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఏకాగ్రత ద్వారా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. చెస్ క్రీడ ద్వారా లభించే లాభాలు మరే ఇతర క్రీడల్లో సాధ్యం కాదని చెప్పారు. ఈ క్రీడ ద్వారా ప్రత్యేకంగా విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పరిచే విధంగా ఉంటాయని తెలుపుతూ ప్రతి విద్యార్థి చెస్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని వివిధ పోటీలలో పాల్గొనాలని వారు సూచించారు. చెస్ ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందుకోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు. వేడుకలలో భాగంగా 6,7 తరగతి విద్యార్థులకు పోటీలను స్నేహపూర్వకంగా నిర్వహించి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులతో పాటు పుష్పగుచ్చాలను అందజేసి శు భాకాంక్షలను తెలిపామని చెప్పారు. ఈ పోటీలలో సుమారు 200 మందికి పైగా పాల్గొని వారి మేధాశక్తిని, సృజనాత్మకతను ప్రదర్శించారు. పోటీలు చాలా ఉత్కంటగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పోటీ నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పాఠశాలల వేళల్లో మార్పు

● **విద్యాశాఖ ఉత్తర్వులు**

**జమ్మికుంట, జూలై20( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలల వేళలను మారుస్తూ విద్యాశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమిక పాఠశాలల సమయాలకు అనుగుణంగా ఉన్నత పాఠశాలల సమయాల్లో మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. ఉన్నత పాఠశాల సమయాలను ఉదయం 9.30 నుంచి 9గంటలకు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 4.45కి బదులుగా 4.15 గంటలకు పని వేళలు ముగుస్తాయని తెలిపింది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమలులో ఉన్న పని వేళలు కొనసాగుతాయని పేర్కొంది. జంట నగరాల్లో ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశించారు



# ఉద్యోగాల పేరుతో మోసం చేసిన ఐదుగురు వ్యక్తులు అరెస్ట్

**ల్యాప్ టాప్, 5 మొబైల్స్ ఫోన్లు స్వాధీనం...**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్....**

లోకల్ యాప్ లో ఉద్యోగాల ప్రకటన పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అయిదుగురు అంతరాష్ట్ర నిందితులు అరెస్ట్.. ట్రాన్జ్ ఇండియా కార్పొరేషన్ నెట్వర్క్ అనే కంపెనీ పేరుతో మోసాలు.తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో ట్రాన్జ్ ఇండియా కార్పొరేషన్ కంపెనీ పై ఎన్ సి ఆర్ పి పోర్టల్ నందు 10 కి పైగా ఫిర్యాదులు.నిందుతుల వద్ద ల్యాప్ టాప్,05 మొబైల్స్ స్వాధీనం చేసుకొని వారి బ్యాంక్ అకౌంట్స్ సీజ్ చేయడం జరిగింది.శుక్రవారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించిన **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..** ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎర్రబద్ది గోపి ట్రాన్జ్ ఇండియా కార్పొరేషన్ నెట్వర్క్ అనే కంపెనీ పేరుతో అనంతపూర్ జిల్లాలో లోకల్ యాప్ లో హెల్త్ కేర్, పర్సనల్ కేర్, హెూమ్ కేర్, ఫ్యాషన్ వేర్, గోల్డ్ అండ్ డైమండ్స్ అను వాటి ఉత్పత్తి కంపనీల నుండి కస్టమర్లకు డైరెక్ట్ సెల్లింగ్ చేస్తామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇవ్వగా ఇదే కంపెనీ లో పని చేస్తున్న అశోక్,వరలక్ష్మి,బ్రహ్మేంద్ర,స్వాతి లు కలసి ప్రకటనలు చూసి ఉద్యోగం గురించి అడిగే వారికి ఉద్యోగాలు కల్పిస్తామంటూ నమ్మకం కలిగించేలా మాట్లాడి ఆశ కల్పిస్తూ వారి వద్ద నుండి 10,000/- రూపాయల వరకు డబ్బులను తీసుకొని వారికి కంపనీ యొక్క ఐడి ని ఇచ్చి వారిని మరి కొంత మందిని కంపనిలో చేర్పించాలని తద్వారా కమిషన్ వస్తుందని లేదా వారు చెల్లించిన డబ్బులకు కేవలము 1000/- రూపాయల విలువ గల వస్తువులను మాత్రమే వారికి ఇచ్చేవారిమని, ఇలా నిరుద్యోగులను ముల్టీ లెవల్ మార్కెటింగ్ విదానములో కంపనిలో చేర్చుకుంటూ ఆఫీసు యొక్క యజమాని గోపి కంపనీ నుండి పెద్ద మోతములో కమిషన్ పొందేవారు. ఈ విధంగా వారి ప్రకటనలను చూసిన సిరిసిల్ల పట్టణ నికి చెందిన దూస రమ్య అను మహిళ జాబ్ కావాలని మెసేజ్ చేయగా రమ్య తో జాబ్ ఇస్తానంటూ నమ్మబలికి మొదటగా జాబ్ వెరిఫికేషన్ కొరకు 400/- రూపాయలు అడుగగా రమ్య ఫోన్ పే ద్వారా పంపాగా, ఆమెతో ఫోన్ లలో మాట్లాడి జాబ్ వచ్చిందని నమ్మించగా ఐడి క్రియేషన్ కొరకు 5000 రూపాయలు రమ్యని అడుగగా 5000 రూపాయలు పంపినది. తర్వాత ఆమెకు మార్కెటింగ్ లో తమ కంపెని కి సంబంధించిన వస్తువులు అమ్మలని చెప్పగా రమ్య జాబ్ అని చెప్పారు ఎప్పుడు మార్కెటింగ్ అని చెపుతున్నారు అని అడుగగా మరో 5000 పంపిస్తే వారే జాబ్ ఇస్తాం అని చెప్పగా రమ్య మరల 5000 పంపిన తరువాత వారు రెస్పాండ్ కాకపోవడంతో వారు మోసం చేసారని గ్రహించి. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా సిరిసిల్ల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి సిరిసిల్ల పట్టణ ,సైబర్ సెల్ పోలీసులు ఈ 05 గురు నిందుతులను శుక్రవారం రోజున రాత్రి శారదా నగర్ ,అనంతపూర్ జిల్లాలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక ల్యాప్ టాప్,05 మొబైల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో ట్రాన్జ్ ఇండియా కార్పొరేషన్ నెట్వర్క్ కంపెనీ పై ఎన్సీఆర్పి పోర్టల్ నందు 10 కి పైగా ఫిర్యాదులు ఉన్నాయని ఇట్టి ఫిర్యాదులపై కూడా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరుగుతుందని ,ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 కాల్ చేసి పిర్యాదు చేయాలని ,సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్**

**జమ్మికుంట,జూలై20( ప్రజా జ్యోతి):** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ తెలిపారు.. మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలలో నీరును నిల్వ ఉండకుండా చూడాలని పాత టైర్లు, కొబ్బరి బోండాలు లాంటి వాటిలో నీరు నిల్వ ఉండి దోమలు గుడ్లు పెట్టి సంతానాన్ని ఉత్పత్తి చేస్తాయని ఆ దోమల వలన అనేక వ్యాధులు ప్రభలుతాయని ఎల్లప్పుడూ ఇంటి పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.. ముఖ్యంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ లాంటి లోతట్టు ప్రాంతాల వారు వర్షాలు పడినప్పుడు మురికి కాలువల గుండా వర్షపు నీరు ప్రవాహం ఎక్కువై ఇళ్లల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఏదైనా ఇబ్బంది తలెత్తినప్పుడు మున్సిపల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని జమ్మికుంట ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ సూచించారు.



# పాఠశాలల పనివేళల మార్పును స్వాగతించిన ఉపాధ్యాయులు

**సిరిసిల్ల:జూలై 20(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత పాఠశాలల పనివేళలు ఉదయం 9 నుండి 4:15 వరకు మార్చడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన స్వాగతిస్తున్నాం. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఒకే పనివేళల లు ఉండటం వల్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు చాలా అనుకూలంగా ఉంటుంది. ఒకే గ్రామంలో ఉన్న పి ఎస్, యు పి ఎస్, హై స్కూల్ లలో ప్రస్తుతం ఉన్న పనివేళల వల్ల తల్లిదండ్రులు,విద్యార్థులు చాలా ఇబ్బందులు పడేవారు.నూతన టైం టేబుల్ వల్ల పట్టణ ప్రాంతాల్లో ,రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు కూడా ఉండవు. ఉదయం పూట 30 నిమిషాలు ముందుగా బదులు ప్రారంభం కావడం వల్ల విద్యార్థుల అభ్యసన స్థాయి మెరుగవుతుంది.ప్రభుత్వ నిర్ణయాన్ని టీఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన స్వాగతిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాకాల శంకర్ గౌడ్ గుండమనేని మహేందర్ రావు.జిల్లా బాధ్యులు అంబటి రమేష్, పర్కాల రవీందర్, ఆడేపు శివకుమార్,పోలాస మల్లేష్,నసీరుద్దీన్, సమ్మయ్య ఉన్నారు.

# ఆత్మీయ సన్మానంలో మండల నాయకులు

**తంగళ్ళపల్లి జూలై 20 (ప్రజా జ్యోతి)**



హైదరాబాదు మాసబ్ ట్యాంక్ లోని మత్స్య శాఖ భవనంలో ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మెట్ట సాయికుమార్ ను ఆత్మీయ సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కాగా తంగళ్ళపల్లి మండల నాయకులు సిరిసిల్ల జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, నాయకులు లింగాల భూపతి, సుద్దాల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ... జిల్లా ఫిషరీస్ డెవలప్మెంట్ గురించి చైర్మన్ సాయికుమార్ తో చర్చించినట్టు తెలిపారు.

# నెలవారీ కమీషనరేట్ స్థాయి నేర సమీక్ష సమావేశం

**కమీషనరేట్ పోలీస్ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసిన**

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్:** కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు శనివారంనాడు కమీషనరేటులోని అన్ని విభాగాల అధికారులు మరియు పోలీస్ స్టేషన్ ల ఎస్ . హెచ్ . ఓ. లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసారు. ముఖ్యంగా అధికారులంతా విసిబిల్ పోలీసింగ్ కి ప్రాముఖ్యత పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ సందర్శనలు , నగరంలో వార్డుల సందర్శనలు పెరగాలన్నారు. స్థానికంగా వుండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తినదని తెలిసిన వెంటనే స్పదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. డయల్ 100 ద్వారా వచ్చే ప్రతీ ఫిర్యాదును వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై షీట్లను తెరవాలన్నారు. వయసు మళ్ళిన, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని సంవత్సరాల పాటు సత్ప్రవర్తనతో మెదిలే వారిని గుర్తించి వారిపై గల షీట్ లను సమీక్షించి వాటిని తీసివేయాలని సూచించారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలుపై ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధతో , ఏర్పడే సమస్యలకు తదనుగునంగా కేసులు నమోదు చేసి వాటిని అమలు పరచాలన్నారు. సంఘటనకు అనుకూలంగా నమోదు చేయు సెక్షన్ల విషయంలో సందేహాలు ఏర్పడితే సీఐడీ విభాగ ఆధీనంలో ఏర్పాటు చేయబడిన ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెల్ ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు . ఇటీవల అక్రమ గంజాయి రవాణా మరియు వాడకం పెరిగిపోతున్నందున దానిని అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి కనబరచి ఎన్ డి పి ఎస్ ఆక్ట్ ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు. సైబర్ నేరాల్లో నియంత్రణకు పోలీస్ స్టేషన్ల వారీగా సైబర్ వారియర్ లను




నియమించామని, సంబంధిత పోలీస్ స్టేషన్లో సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే వారు స్పందించి , బాధితులకు సహకరించి 1930 కి , ఎన్.సి.ఆర్.బి పోర్టల్ కి సమాచారం అందించి అకనాలెడ్జ్ ని పొందాలని, దాని ఆధారంగా పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ ల వారిగా రోడ్డు ప్రమాదాల పై సమీక్ష చేసారు. ఒకే చోట పలు ప్రమాదాలు జరిగిన చోటును హాట్ స్పాట్ గా గుర్తించి, వాటికీ గల కారణాలను తెలుసుకుని అవసరమైతే ఇతర శాఖల సమన్వయం తో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల వారీగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు , అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వారెంట్లను ముఖ్యంగా భౌతిక నేరాలకు సంబందించిన వాటిని అమలయ్యేలా చూడాలన్నారు. అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం , పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం మొదలగు వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. పట్టుబడిన వారిపై సంబంధిత కేసులు నమోదు చేయటమే గాక, వీలైనంత తొందరగా ఛార్జ్ షీట్లు సైతం దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఏ లక్ష్మి నారాయణ, ఏసీపీ లు శ్రీనివాస్ (సి.ఎస్.బి), నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్ జీ, విజయ్ కుమార్, వేణుగోపాల్, కాశయ్య, నర్సింహా రెడ్డి (సైబర్ క్రైమ్ పీఎస్) లతో పాటుగా ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్ వాడీల్లో మూడో తరగతి వరకు సమంజసం కాదు

**ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి**

**సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఆహ్వానిస్తున్నాం.**

**– టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** అంగన్ వాడీలను ప్లేస్కూల్స్ గా మార్చి మూడవతరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరైంది కాదని, విరమించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. అంగన్ వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించటం లేదని కనుక 1,2,3 తరగతులను అంగన్ వాడీలకు అప్పగించటం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని టిఎస్ యుటిఎఫ్ అభిప్రాయపడుతున్నది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ప్రధాన కార్యదర్శి కెఎఫ్ జావేద్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానించతగినదని, ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికొక టీచరు, సబ్జక్టుకొక టీచరు, ప్రధానోపాధ్యాయులు, తగినంత బోధనేతర సిబ్బంది పాఠశాలలో ఉండేలా చూడాలని టిఎస్ యుటిఎఫ్ సూచించింది.

# అప్పు తీర్చమన్నందుకు గొంతు నలిపి హత మార్చారు

**హత్యలో పాల్గొన్న ముగ్గురు నిందితుల అరెస్ట్..**
**మంథని లో విలేకరుల సమావేశం లో గోదావరిఖని ఏసీపీ రమేష్.**

**ముత్తారం, జులై 20(ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలో గత నెల 8వ తేదీన వ్యవసాయ బావిలో మూటలో దొరికిన మహిళ అప్పు అడిగినందుకే మహిళను హత్య చేశారని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు.మంథని పోలీస్ స్టేషన్ లో శనివారం విలేకరుల సమావేశంలో మంథని సీఐ వెంకటేశ్వర్లు, ముత్తారం ఎస్ఐ మధుసూధన్ రావులతో కలిసి నిందితుల వివరాలను తెలిపారు. ఈ నెల 5వ తేదీన ముత్తారం కు చెందిన అమ్ము రజీత అలియస్ లావణ్య తన ఇంటి సమీపంలో ని పెరక రాజేశ్వరి (65) వద్ద అప్పు లక్ష 50 వేలు అప్పు తీసుకుందని, రాజేశ్వరి తరుచూ అప్పుడబ్బులు ఇవ్వమని అడిగినందుకు ఆగ్రహంతో 8వ తేదీన అప్పు ఇస్తానని రాజేశ్వరిని ఇంటికి పిలిచిన లావణ్య మరో వ్యక్తి కుక్కముడి తిరుపతితో పాటు భర్త రవి అలియాస్ రమేష్ తో కలిసి ఇంట్లో గొంతు నులిమి చంపి అదే రాత్రి గొనసంచిలో మూటకట్టి బావిలో పారుపల్లికి వేళ్లే వ్యవసాయ బావిలో వేశారన్నారు. హత్యలో పాల్గొన్న ముగ్గురిని శనివారం ఉదయం సీఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ మధుసూధన్ రావు లు అరెస్ట్ చేశారని తెలిపారు.



అప్పు ఇచ్చిన రాజేశ్వరి తమను తరచుగా డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులు పెట్టేదని,అందుకే ఆమెను హత్య చేసి రాజేశ్వరి ఒంటి పై ఉన్న బంగారం తీసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందుతులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చమన్నారు.హత్య చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ,ఎస్ఐ లతో పాటు కానిస్టేబుల్స్ లను ఏసీపీ అభినందించారు.

# హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ వైద్యుల బదిలీ

- **ఆరుగురు డాక్టర్లు బదిలీ ముగ్గురు డాక్టర్ల చేరిక.**
- **ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందేనా?**

**జమ్మికుంట, జూలై 20 (ప్రజా జ్యోతి ):** హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు డాక్టర్ల ను శనివారం ఒకేసారి బదిలీ చేయడంతో నియోజకవర్గ ప్రజలు అయోమయంలో పడ్డారు . ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహించే ఆరుగురు వైద్యులు బదిలీ కాగా వారి స్థానంలో తిరిగి ముగ్గురిని నియమించడం అధికారుల తీరుకూ విమర్శలకు దారి తీస్తుంది. హుజురాబాద్ నుండి బదిలీ అయిన వారిలో డాక్టర్ వాణి లత కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి బదిలీ కాగా, డాక్టర్ పల్లవి మాత శిశు సంరక్షణ కేంద్రం కరీంనగర్ కు బదిలీ అయ్యారు. అలాగే డాక్టర్ శ్రీనివాస్ జిల్లా ఆసుపత్రి కరీంనగర్ కు బదిలీ కాగా, డాక్టర్ ప్రత్యూష పరకాల ఏరియా ఆసుపత్రికి బదిలీ అయ్యారు. డాక్టర్ అర్చన వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్ కు బదిలీ కాగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి బదిలీ అయ్యారు. వీరి స్థానంలో కరీంనగర్ నుండి డాక్టర్ నిశ్చల గైనకాలజిస్ట్, డాక్టర్ సుభాంగిని పీడియాట్రీషియన్, డాక్టర్ రాజేష్ జనరల్ మెడిసిన్ వైద్యులు హుజురాబాద్ కు బదిలీ పై రానున్నారు. అయితే హుజురాబాద్ నియోజకవర్గం తో పాటు ఇతర నియోజకవర్గ గ్రామాలు కూడా ఈ ఆసుపత్రికి వైద్యం కోసం ఆదరపడగా అరకొరగా ఉన్న వైద్యులతో ఇన్ని రోజులు రోగులకు సేవలు అందించగా ఇప్పుడు ఉన్నవారి నుండి ఆరుగురు వైద్యులను బదిలీ చేయగా వారి స్థానంలో కేవలం ముగ్గురు వైద్యులను మాత్రమే తిరిగి నియమించడం



పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికే మెరుగైన వైద్యం కోసం వరంగల్, కరీంనగర్, హైదరాబాద్, ఇతర ప్రైవేటు హాస్పిటల్ కి రెఫర్ చేస్తున్న వైద్యులతో ప్రజలు సతమతం అవుతున్నారు. ఉన్న వైద్యుల లో ఆరుగురిని బదిలీ చేసి అందులో సగం మందిని మాత్రమే తిరిగి నియమించడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలపై నమ్మకం సన్న గిల్లేలా అవకాశం ఉన్నది. ఇప్పటికైనా హుజురాబాద్ ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారులు హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టి సరిపడా వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేని నిరుపేద ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు..

# అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**సిరిసిల్ల జులై 20 (ప్రజా జ్యోతి)**

బిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన పలు సభలలో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, తెలంగాణ తల్లి సోనియా గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ఆగస్టు నెలాఖరు వరకు పూర్తిగా 2 ఒక్షల వరకు రైతు రుణ మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు వరకు రెండు లక్షల రుణమాఫీ చేయకపోతే సహించేది లేదని బిఆర్ఎస్ నాయకులు అనడం ఆశాస్పదంగా ఉందని అన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అని వారు పేర్కొన్నారు. తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ ఏడు లక్షల కోట్ల అప్పుల పాలు చేసి అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు 31 వేల కోట్ల రైతుల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని వెల్లడించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న తరుణంలో ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విషపూరిత భావంతో అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. 10 సంవత్సరాల అన్యాయ పాలన ఫలితమే ఈరోజు బిఆర్ఎస్ పార్టీ మరుగున పడ్డదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్, సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు, మ్యాన ప్రసాద్, యెల్లే లక్ష్మీనారాయణ, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, గొల్లపల్లి పరశురాములు, నక్క నరసయ్య, త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు



# ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలిపిన బండి మల్లేష్



**జమ్మికుంట, జూలై 20 (ప్రజా జ్యోతి):** హైదరాబాదు మాసబ్ ట్యాంక్ లోని మత్స్య శాఖ భవనంలో ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మెట్ట సాయికుమార్ కి ఆత్మీయ సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందకుంట మండలానికి చెందిన కరీంనగర్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ బండి మల్లేష్ హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు..

# లేబర్ ఆఫీసర్లను సన్మానించిన బిల్డింగ్ వాల్ పెయింటర్ సభ్యులు

**సిరిసిల్ల: జూలై 20(ప్రజా జ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక శాఖ జిల్లా అధికారి అయిన మహమ్మద్ రఫీ బదిలీపై కరీంనగర్ వెళ్లగా ఆయన స్థానంలో కొత్తగా వచ్చిన కార్మిక శాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పూల బొకే అందజేసిన సిరిసిల్ల బిల్డింగ్ వాల్పెంటర్ హెల్పర్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిల్లాలో నాలుగు సంవత్సరాల నుండి కార్మికులకు చెందిన లేబర్ కార్డు పై ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి. లేబర్ కార్డు పై కార్మికునికి చెందాల్సిన ప్రయోజనాలు. తెలిపారని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎనలేని సేవలు అందించిన రఫీ సార్ బదిలీపై వెళ్లడం బాధగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సంకనేని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అంకారపు సుధాకర్, గౌరవ సభ్యులు అవధూత శ్రీహరి, దిలీప్, సంపత్, అనిల్, స్వామి పాల్గొన్నారు.

# ఉత్తమ రక్తదాత అవార్డు అందుకున్న మోతె రాజిరెడ్డి

**సిరిసిల్ల: జూలై 20(ప్రజా జ్యోతి)**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 11 వ వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్ లోని ముషీరాబాద్ వైశ్య బాలుర హాస్టల్లో ఏర్పాటు చేసిన ఉత్తమ రక్తదాతల అవార్డ్ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్,తెలంగాణ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్ %డ% తెలంగాణ మాజీ టూరిజం చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సేవదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నీల బాలు గారు 26 సార్లు రక్తదానం చేసినందుకు గాను మోతె రాజిరెడ్డి టీ.ఎన్.ఎస్.ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు ని మెడల్, షాలువతో సత్కరించి మెమోంటో, ఉత్తమ రక్తదాత అవార్డును అందించారు. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డిని పలువురు అభినందించారు..

